హమాలీ కార్మికులకు చంద్రన్న బీమా అమలుచేయాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవరావు

భీమవరం : హమాలీ కార్మికులకు రూ.10 లక్షల చంద్రన్న బీమా అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులు ప్రజలకు నిత్యవసర సరుకులు అందించడంలో కీలకంగా పనిచేస్తున్నారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. భీమవరం బజారు లాగుడు బండ్ల ముఠా కార్మిక సంఘం(సిఐటియు) సభ్యులు జుత్తు నాగేశ్వరరావు, పి.రాము ఇటీవల మృతి చెందడం జరిగింది. దీనిలో భాగంగా గురువారం రూ.40 వేలు ఆర్థిక సహకారం వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా బజార్లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల బతుకుల్లో మార్పు రాలేదన్నారు. లాగుడు మండలం ముఠా కార్మిక సంఘంలో చనిపోయిన ప్రతి కార్మికుడు కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సహకారం అందించాలని యూనియన్ తీర్మానించినట్లు తెలిపారు.

'పశ్చిమ'కు పూర్వ వైభవం తెస్తాం

జాతీయ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు, పక్కన కలెక్టర్, ఎస్‌పి

రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు

కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి రామానాయుడు

స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు సత్కారం

ఆకర్షణగా నిలిచిన శకటాల ప్రదర్శన

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి – భీమవరం

2014 నుంచి 2019 వరకూ టిడిపి హయాంలో వంద శాతం గ్యాస్, విద్యుత్ కనెక్షన్లు ఉన్న జిల్లాగా, బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా గుర్తింపు, 72 శాతం పోలవరం పనులు, జిల్లాలో 252 కిలోమీటర్ల సిమెంటు రహదారుల నిర్మాణం, పంట కాలువలపై సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు జరిగాయని, ఈ మాదిరిగానే మళ్లీ పశ్చిమ జిల్లాకు పూర్వ వైభవం తీసుకొస్తామని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుతామన్నారు. జిల్లా వేగవంతమైన సుస్థిర అభివృద్ధి, వ్యవసాయ అభివృద్ధి, మత్స్య సంపద మరింత అభివృద్ధి సాధించడంతోపాటు, సాంస్కృతిక వారసత్వ సంపదను కొనసాగించడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. భీమవరం కలెక్టరేట్ ప్రాంగణంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎ ం డ కమాండర్ ఆధ్వర్యంలోని పోలీసు దళం మంత్రికి సెల్యూట్ సమర్పించగా, బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించింది. పరేడ్ కమాండర్ స్వాగతం మేరకు ప్రత్యేక వాహనంలో పరేడ్ మైదానాన్ని సందర్శించి పోలీసు దళాల నుంచి గౌరవ వందనాన్ని మంత్రి రామానాయుడు, చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్‌పి నయీమ్ అస్మీ స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు ప్రసంగించారు. దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేశారని చెప్పారు. వారిలో జిల్లా వాసులుగా అల్లూరి సీతారామరాజు, ఉద్దరాజు రామరాజు (రామం), రుక్మిణి లక్ష్మీపతి, పసల అంజిలక్ష్మి వంటివారున్నారని తెలిపారు. జిల్లా ఏర్పడి మూడేళ్లు గడిచిందని మౌలిక వసతులు కల్పన ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం వంటి పనులు చేయాల్సి ఉందని, భవిష్యత్తులో జిల్లాకు అవసరమైన వనరులన్నీ సమకూర్చి జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ ఏడాది ఖరీఫ్ 2.54.230 ఎకరాల్లో సాగు జరుగుతుందని, ఇప్పటికే 1.60.743 ఎకరాలు సాగు పూర్తయ్యిందని తెలిపారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి 80 శాతం సబ్సిడీపై 3,166 క్వింటాల విత్తనాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. 58.905 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా 50.156 మెట్రిక్ టన్నులు సిద్ధంగా ఉంచామన్నారు. 70 శాతం మంది కౌలు రైతులు ఉన్నారని, యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు కార్డులు అందిస్తామని చెప్పారు. కొబ్బరికి మద్దతు ధర కల్పిస్తామన్నారు. 50 శాతం సబ్సిడీతో కృషి ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజిన్లు, వరి కోత యంత్రాలతో పాటు డ్రోన్లు సైతం రైతులకు అందుబాటులోకి తెచ్చి టెక్నాలజీని అనుసంధానం చేస్తామన్నారు. రాష్ట్రంలోనే చేపలు, రొయ్యల ఉత్పత్తిలో జిల్లా మూడో స్థానంలో ఉందన్నారు. ఆక్వా జోన్, నాన్ ఆక్వాజోన్ నిబంధన లేకుండా ప్రతి ఆక్వా రైతుకూ రూపాయి 50 పైసలకు విద్యుత్ సబ్సిడీపై అందిస్తామని తెలిపారు. ముఖ్యంగా మత్స్యకారులకు పంట విరామ సమయంలో రూ. 20 వేలు అందించడమే కాకుండా చేపల వేటలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షల నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 41 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 18 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని, ప్రభుత్వాసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించి మెరుగైన ఆరోగ్య సేవలందిస్తామని చెప్పారు. జిల్లాలో 98,746 మంది విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పథకంలో భాగంగా విద్యా కానుక కిట్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. డొక్కా సీతమ్మ పేరున మధ్యాహ్న భోజన పథకం ద్వారా 96,125 మంది విద్యార్థులకు భోజన పంపిణీ చేస్తున్నామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలు, వరదల ప్రభావానికి గురైన పది మండలాల్లోని 52 గ్రామాల్లో 13148 కుటుంబాలకు 328 టన్నుల బియ్యం, 13 టన్నుల కందిపప్పు, 13,148 లీటర్ల పామ్ ఆయిల్, 13 టన్నుల బంగాళాదుంపలు, మరో 13 టన్నుల ఉల్లిపాయలు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. వివిధ రకాల పింఛన్లు పెంచామని తెలిపారు. జిల్లాలోని మున్సిపాల్టీలో తాగునీటి పథకాలకు రూ.409.70 కోట్లతో పనులు చేపట్టామన్నారు. భీమవరంలో మూడు, తాడేపల్లిగూడెంలో మూడు, తణుకు, పాలకొల్లులో ఒకటి చొప్పున మొత్తం ఎనిమిది అన్నా క్యాంటీన్లను ప్రారంభించామని తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు. 1473 పనులకు గాను రూ. 403.21 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం జల వనరుల శాఖను బస్తు పట్టించిందన్నారు. డెల్టా ఆధునికీకరణ పనులు చేపట్టి ప్రణాళికాబద్ధంగా పనులు చేసి జిల్లాకు పూర్వ వ్యవసాయ వైభవం తీసుకొస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 79 తూడు తొలగింపు పనులకు రూ.10.67 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన 27 దళిత స్కీములను పునరుద్ధరిస్తామన్నారు. ఈ వేడుకల్లో ఇన్‌ఛార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ జె.ఉదయభాస్కరరావు, భీమవరం ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు, అడిషనల్ ఎస్‌పిలు వి.భీమారావు, ఎటివి రవికుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న మంత్రి రామానాయుడు

విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

శకటాల ప్రదర్శన

అబ్బురపర్చిన స్టాల్స్ ప్రదర్శన

కలెక్టరేట్ మైదానంలో పేరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన వివిధ శాఖల స్టాల్స్ సందర్శకులను అబ్బురపర్చాయి. రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీమ్ అస్మీ, ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు స్టాల్స్ పరిశీలించారు. మొత్తం 16 స్టాల్స్ ఏర్పాటు చేశారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ముఖ్యంగా సిఎస్‌ఎన్ పాఠశాల, ఎల్‌బిచర్ల గురుకుల పాఠశాల, సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, రూట్స్ ఇంగ్లీష్ మీడియం, ఆదిత్య పబ్లిక్ స్కూల్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గేయాలు నృత్యాలు అందర్నీ అలరించాయి.

220 మందికి ఉత్తమ పురస్కారాలు

జిల్లాలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన 220 మందికి ఉత్తమ సేవా పురస్కారాలు, ప్రశంసా పత్రాలు, సర్టిఫికెట్లు అందజేశారు. స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు చెందిన తొమ్మిది మందిని ఘనంగా సత్కరించి పురస్కారాలు అందజేశారు.

భీమవరం : భీమవరం కలెక్టరేట్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. తొలుత జాతిపిత మహాత్మ గాంధీ, బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల అధికారులకు, కార్యాలయం సిబ్బందికి, జిల్లా ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు 78వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. డిఎన్ఆర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా కళాశాల పాలకవర్గ కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) జాతీయజెండాను ఆవిష్కరించారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు



పార్కును ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ రఘురామకృష్ణంరాజు

ప్రజాశక్తి – ఉండి

నియోజకవర్గ అభివృద్ధికి కొన్ని కఠిన నిర్ణయాలు తప్పలేదని ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. గురువారం సాయంత్రం ఉండి ఆకివీడు రహదారిలోని కలిదిండి రామచంద్ర రాజు జన్మభూమి పార్క్ పున్నప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామ కృష్ణంరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పార్కు అభివృద్ధికి ఎంఎల్‌ఎ రఘురామకృష్ణంరాజు పిలుపుమేరకు స్వచ్ఛందంగా దాతలు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ 30 రోజుల్లో జన్మభూమి పార్కును పూర్తిస్థాయిలో మెరుగుపర్చి అభివృద్ధి చేసేందుకు కృషి చేసిన మండల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, దాతలకు ధన్యవాదాలు తెలిపారు. జన్మభూమి పార్కులో అత్యాధునిక హంగులతో సందర్శకులకు ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధి దశలో ఉన్న ఉండి హైస్కూల్‌ను సెప్టెంబర్ ఐదు గురుపూజోత్సవ నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. అనంతరం దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, గ్రామ అధ్యక్షులు కాగిత బుజ్జి, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్యపై ఆందోళన..!

మండలంలోని 8 పాఠశాలల్లో పదిలోపే విద్యార్థులు

సర్దుబాటు పేరుతో ఏడుగురు ఉపాధ్యాయుల తరలింపు

విద్యార్థుల పెంపుపై దృష్టి సారిస్తేనే ప్రభుత్వ విద్య బలోపేతం

ప్రజాశక్తి – భీమడోలు

మండలంలోని ప్రభుత్వం ప్రాథమిక విద్యపై ఆందోళన నెలకొంది. పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. విద్యాశాఖ చేపట్టిన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలో ఈ విషయం వెలుగుచూసింది. మండల పరిధిలోని 44 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ఎనిమిది పాఠశాలల్లో పదిలోపే విద్యార్థులు ఉన్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల నిష్పత్తి మేరకు ఏడుగురు ఉప్యాయులను ఏలూరు డివిజన్ స్థాయిలో సర్దుబాటు చేయాల్సి ఉంటుందని అధికారులు అంటున్నారు. అక్కడ సైతం ఖాళీలు లేకుంటే జిల్లా స్థాయిలో సర్దుబాటు చేయనున్నట్లు చెబుతున్నారు. మండలంలో ఒక విద్యార్థి మాత్రమే ఉన్న పాఠశాలలు రెండు ఉన్నాయి. వీటిలో ఒక పాఠశాలలో మానసిక వైకల్యం గల విద్యార్థి ఉన్నారు. ఇదే తరహాలో పది మందికి తక్కువగా గల విద్యార్థులున్న పాఠశాలలు ఎనిమిది వరకూ ఉన్నట్లు తేలింది. ప్రభుత్వం పది మంది విద్యార్థులకు తక్కువ గల పాఠశాల విద్యార్థులను సమీపంలోని ఇతర పాఠశాలలో విలీనం చేస్తే పాఠశాలలు మూతపడే అవకాశం ఉంది. సర్దుబాటు చేయాల్సిన ఉపాధ్యాయుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఇక సదాశివపురంలోని పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య సున్నాగా నమోదు కావడంతో, అక్కడ పనిచేస్తున్న ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయుని సేవలను వేరే విధంగా విద్యాశాఖ వినియోగించుకుంటుంది. ఈ మేరకు మండలంలో ఎవరైనా ఉపాధ్యాయులు సెలవు పెడితే ఆయన స్థానంలో పనిచేయటానికి సర్దుబాటు ఉపాధ్యాయునిగా ఆయన సేవలను వినియోగించుకుంటున్నారు. ఒకరు లేదా ఇద్దరు మాత్రమే విద్యార్థులు గల పాఠశాలలు వడ్డిగూడెం, సాయం పాలెం, పొలసానిపల్లిలో ఉన్నాయి. వీరిని కూడా పది మంది విద్యార్థులు గల పాఠశాలలతో కలిపి లెక్కకడితే మండలంలో మూతపడే పాఠశాలలు మరింత పెరిగే అవకాశం ఉంది. రూ.లక్షల వ్యయంతో నిర్మించిన పాఠశాలల భవనాలు నిరుపయోగంగా మారే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి. ఈ మేరకు మండలంలోని అన్ని పాఠశాలలు పూర్తిస్థాయిలో పనిచేయాలంటే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగాల్సి ఉంది. ఉపాధ్యాయులు, ప్రముఖులు, అధికారులు, విద్యా కమిటీలు తమ వంతు సహకారాన్ని అందజేయాల్సిన అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

కొనుగోలుదారులతో మార్కెట్ కిటకిట

కొనుగోలుదారులతో సంత మార్కెట్

నరసాపురం: శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మి వ్రతం కావడంతో గురువారం నరసాపురం మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. వ్రతాన్ని అత్యంత ఘనంగా జరుపుకోడానికి పట్టణ వాసులతోపాటు, గ్రామీణ మహిళలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మహిళలు గురువారం ఉదయం నుంచి మార్కెట్లకు వచ్చి పూజకు కావాల్సిన సామాగ్రి కొనుగోలు చేస్తున్నారు. పూజా సామాగ్రితోపాటు బంగారం షాపులు, వస్త్ర దుకాణాలు మహిళలతో నిండిపోయాయి.

ఉత్తమ సేవలకు పురస్కారాలు..



పాలకోడేరు : అవార్డు అందుకుంటున్న గ్రేడ్‌వన్ కార్యదర్శి లక్ష్మి

ప్రజాశక్తి – పాలకోడేరు

పాలకోడేరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, పాలకోడేరు విశాల సహకార పరపతి సంఘం, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర వేడుకల్లో ఉండి ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణరాజు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాలకోడేరు ఎంపిపి భూపతిరాజు సత్యనారాయణ రాజు, చంటి రాజు ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎంపిపిలుగా పనిచేసిన 8 మందిని ఎంఎల్‌ఎ ప్రత్యేకంగా సత్కరించి మెమొంటోళ్లను అందజేశారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, నాయకులు కొత్తపల్లి నాగరాజు, మురళీకృష్ణంరాజు, కామన రాంబాబు, సూర్యనారాయణ రాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, సొసైటీ కార్యనిర్వాహణాధికారి నరసింహారాజు, ఎంపిడిఒ మురళీ గంగాధర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెన్నాడ అగ్రహారం పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శిగా పనిచేస్తున్న కానుబోయిన లక్ష్మికి జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు లభించింది. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గుర్తుగా జిల్లా అధికార యంత్రాంగం లక్ష్మిని అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. భీమవరం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదగా జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా లక్ష్మి అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న లక్ష్మిని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, సచివాలయం ఉద్యోగులు, మిత్రులు శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

పాలకొల్లు : సీనియర్ జర్నలిస్ట్, రంగస్థలం నటుడు, దర్శకుడు, మన తెలుగు తేజం ఎక్సెన్సీ జాతీయ అవార్డు గ్రహీత, అక్షర దీక్ష జాతీయ అవార్డు గ్రహీత, ఎపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ములూరి ఉదయ భాస్కరరావుకి స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో స్పెషల్ అవేర్నెస్ జర్నలిస్ట్ అవార్డును రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి నయీమ్ అస్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు పాలకొల్లు జర్నలిస్టులు ఆయనను అభినందించారు.

తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం జిల్లా కోర్టు ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ భాష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సూర్య కిరణ్‌శ్రీ, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ అన్నామని, తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు దూలం విజయకుమార్, ఉపాధ్యక్షులు కంకట శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు దుర్గాదేవి, తోట రాంబాబు, సిరిగినీడి విజయ్‌కృష్ణ, తాజుద్దీన్ బాబా, కొండేపాటి వెంకటేశ్వరరావు, కోర్టు సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు. జిల్లా జడ్జి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పతాక ఆవిష్కరణ అనంతరం ఇటీవల నిర్వహించిన క్రీడల్లో విజేతలకు న్యాయమూర్తులకు బహుమతులు అందజేశారు.



ఎంపిపి చంటి రాజును సత్కరిస్తున్న ఎంఎల్‌ఎ రఘురామకృష్ణంరాజు

ఎపి నిట్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం

స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ప్రతిఒక్కరూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని ఎపి నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జిఆర్‌కె.శాస్త్రి సూచించారు. నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి ఆధ్వర్యంలో ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావుకు ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ సొంత ఖర్చుల నుంచి రూ.10 వేల రివార్డ్‌ను అందించారు. వచ్చే సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచి, నిజాయితీగా పనిచేసిన ఉద్యోగులకు తన సొంత ఖర్చుల నుంచి రూ. లక్ష రివార్డ్ అందజేస్తానని బొలిశెట్టి శ్రీనివాస్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆచంట : అవార్డు అందుకుంటున్న ఫణికుమార్

పెనుమంట్ర : అవార్డు అందుకుంటున్న పూర్ణబాబ్జి

నరసాపురం: ఏలూరు జిల్లా కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి చేతుల మీదగా నరసాపురం గ్రేడ్–1 లైబ్రేరియన్ కెజెఎస్‌ఎల్ కుమారి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఉత్తమ లైబ్రేరియన్‌గా అవార్డ్ అందుకోవడం పట్ల పలువురు ఆమెను అభినందించారు.

పాలకొల్లు : అవార్డు అందుకుంటున్న జర్నలిస్టు ఉదయ భాస్కరరావు

ఉండి: ఏలూరులోని సూపరింటెండెంట్ ఇంజినీర్ చేతుల మీదుగా ఉత్తమ ఎలక్ట్రికల్ ఎఇగా ఉండి ఎలక్ట్రికల్ ఎఇ ముదునూరి మాధవ రాజు అవార్డ్‌ను అందుకున్నారు. ఉండి విద్యుత్ కార్యాలయంలో జూనియర్ ఇంజనీర్, ఉనుదుర్రు అసిస్టెంట్ లైన్మెన్‌కు ఉత్తమ అవార్డులు రావడం అభినందనీయమని విద్యుత్ కార్యాలయం సిబ్బంది తెలిపారు.

ఆకివీడు : ఉత్తమ లైబ్రేరియన్‌గా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం లేబర్ లేబరేటరీ టెక్నీషియన్ ఎం.విజయ్ కుమార్ ఎంపిక అయ్యారు. ఈమేరకు ఆయనకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం ఆసుపత్రి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ కనమూరు రఘురామకృష్ణరాజు ప్రశంసా పత్రం, అవార్డు విజయ్‌కు అందజేశారు. ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు అభినందించారు.

ఆచంట: స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని మండలంలోని వ్యవసాయ ఎఇఒబి నాగరాజుకు ఉత్తమ బెస్ట్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా గురువారం కలెక్టర్ చదలవాడ నాగరాణి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదగా అవార్డును అందుకున్నారు. మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు నాగరాజుకు అభినందనలు తెలిపారు.

పశుసంవర్ధక అధికారి ఎల్.ఫణి కుమార్‌కు ఉత్తమ సేవా అవార్డు కలెక్టర్ చదలవాడ నాగరాణి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా గురువారం అందుకున్నారు. ఈ సందర్భంగా మండల అధికారులు ఆయనను అభినందించారు.

పెనుమంట్ర : స్థానిక మండల ప్రజా పరిషత్ పరిపాలనాధికారి వి.పూర్ణబాబ్జికి ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. కలెక్టర్, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. అవార్డు పొందిన పూర్ణ బాబ్జిని ఎంపిపి కర్రి వెంకట నారాయణ(వాసు) రెడ్డి, జెడ్‌పిటిసి కె.గౌరీ సుభాషిణి అభినందనలు తెలిపారు.

నరసాపురం: నరసాపురం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న కె.వెంకటేశ్వరరావు ఉత్తమ అవార్డ్ అందుకున్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ సిహెచ్. నాగరాణి చేతులు మీదగా కమిషనర్ అవార్డ్ అందుకున్నారు.

ఉండి : అవార్డు అందుకుంటున్న ముదునూరి మాధవరాజు


పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ

పేదలకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - కాళ్ల

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పేదలు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేయడం మంచి సాంప్రదాయమని ఉండి ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. గురువారం పెదఅమిరం గ్రామంలో గ్రామ సర్పంచి డొక్కు సోమేశ్వరరావు ఆధ్వర్యంలో 100 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఉప సర్పంచి జవ్వాది లీలాకిషోర్, మాజీ ఉప సర్పంచి కోరా రామూర్తి, పంచాయతీ వార్డు సభ్యులు నడింపల్లి సుబ్బరాజు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ..

ఉండి: విద్యార్థులను విద్యకు మరింత చేరువ చేసేందుకు తన వంతు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం జరిగిందని విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నల్లా సత్యకృష్ణ కిరణ్ ప్రసాద్ అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఇంటర్, మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకూ చదివే సుమారు 80 మంది విద్యార్థులకు వారికి కావలసిన విద్య సామాగ్రిని చైర్మన్ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించగలిగినట్లయితే ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావచ్చునని అన్నారు. అనంతరం ఉండి కృష్ణాలయంలో ఆలయ అభివృద్ధి కోసం రూ.50 వేల నగదును ఆలయ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ గంగాధర్ రావు, ముదునూరి బలరామకృష్ణంరాజు పాల్గొన్నారు.

కేన్సర్ స్కానింగ్ టెస్టులు చేయించుకోవాలి

ప్రజాశక్తి - గణపవరం

గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కేన్సర్ స్కానింగ్ టెస్టులను స్థానిక ప్రజలు ఉపయోగించుకోవాలని పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎఆర్కె.పరమేశ్వరం అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మల్లపరాజుపేటలో ఎంపిపి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అప్పన్నపేట గ్రామ సర్పంచి ఎం.సుధాకర్ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల నష్టాలు గురించి వివరించారు. పిఎంపి అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి వి.శివ శ్రీనివాసరావు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు.

విద్యార్థులకు యూనిఫారం పంపిణీ

ప్రజాశక్తి - ఆకివీడు

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని అజ్జమూరు గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బిఎన్వి.సత్యనారాయణ విద్యార్థులకు వైట్ యూనిఫారం దుస్తులను అందజేశారు. కార్యక్రమం ప్రారంభంలో పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపిపి కటారి జయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు ఆర్వి.నారాయణ(విక్రమ్), స్థానిక అంగన్వాడీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిన్నారికి ఎంఎల్ఎ సాయం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఇటీవల టిడ్కో గృహంలో జరిగిన అగ్నిప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి, కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న నీలిమకు అధైర్య పడొద్దు, నేనున్నానంటూ తాడేపల్లిగూడెం ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. రాజీవ్ గృహకల్పనందు అగ్ని ప్రమాదానికి గురై తల్లిదండ్రులను కోల్పోయి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నీలిమ దగ్గరకు గురువారం బొలిశెట్టి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి మొదటి నెల జీతంలో రూ.లక్ష ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన పత్రాలను అందించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రమాదంలో తల్లిదండ్రులు కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న ఆ చిన్నారికి నేనున్నానని భరోసా ఇచ్చేందుకే తన భార్య, కుమారుడితో కలిసి వెళ్లి సాయం అందించామని, ప్రతి ఒక్కరూ ఇదేవిధంగా ఇబ్బందుల్లో ఉన్నవారికి మానసికంగా, ఆర్థికంగా చేయూతనివ్వాలని సూచించారు. ఆ చిన్నారి వైద్యం నిమిత్తం ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు.

'హమాలీలకు పింఛన్ ఇవ్వాలి'

ఆకివీడు : హమాలీ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు) డిమాండ్ చేసింది. ఆ సంస్థ మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు స్థానిక నంద్యాల సుబ్బారావు స్మారక భవనంలో గురువారం నిర్వహించారు. మండల కార్యదర్శి తోట రామకృష్ణ అధ్యక్షతన జరిగిన తరగతులలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కెవి.రమణ, బద్దా వెంకట్రావులు పాల్గొని మాట్లాడారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు వారి హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. వారికి ప్రభుత్వం పింఛన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్టియు నాయకులు అజయ్ కుమార్, హనుమంతు, సత్యనారాయణ పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యాన సామూహిక జాగరణ

తణుకు: ఎవరు అధికారంలో ఉన్నా రాజ్యాంగం చిత్తశుద్ధితో అమలు చేయాలని, లేకుంటే మరో పోరాటం చేయాల్సిందేనని సిఐటియు జిల్లా కార్యదర్శి పి.వి.ప్రతాప్ అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవం నేపథ్యంలో సామూహిక జాగరణ కార్యక్రమం నిర్వహించారు. కాపాడుకొందాం భారత రాజ్యాంగం, స్వాతంత్ర ఫలాలు అందిరికి అందాలని, అందిరికి విద్యా, ఉపాధి కల్పించాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటీకరణ ఆపాలని, పెరుగుతున్న ధరలు తగ్గించాలని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలగా మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని తమకు ఇష్టం వచ్చినట్టు మార్పులు చేస్తున్నారని విమర్శించారు. సిఐటియు మండల అధ్యక్షులు ఎన్.ఆదినారాయణబాబు, గుబ్బల గోపి, వాన్బరి యూనియన్ కార్యదర్శి వల్లూరి వెంకటేశ్వరరావు, రమేష్, జ్యోతిబాబు, అనంతలక్ష్మి, గార రంగారావు, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

వరద బాధితులకు ప్రభుత్వం చేయూత : మంత్రి నిమ్మల

ప్రజాశక్తి - యలమంచిలి

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న మంత్రి నిమ్మల

రాష్ట్రంలో నిధులు ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి లోటు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అందిస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన యలమంచిలి మండలం ఇలపకుర్రు గ్రామంలో గురువారం 230 కుటుంబాలకు 25 కేజీలు చొప్పున బియ్యం, నిత్యవసర సరుకులు, కాయగూరలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోంటుందని తెలిపారు.

రద్దీగా గాంధీబొమ్మ సెంటర్

మొగల్తూరు : మండలకేంద్రం మొగల్తూరులో గురువారం సాయంత్రం మార్కెట్కు వచ్చిన ప్రజలతో రహదారులు రద్దీగా మారాయి. ఇటీవల పాతకాలవ సెంటర్ ప్రాంతం నుంచి గాంధీ బొమ్మ కూడలి మీదుగా లాకు వరకు రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. ఆ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళలో ట్రాఫిక్తో ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ప్రజాశక్తి - గణపవరం

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం గణపవరం ఎంపిడిఒ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉంగుటూరు ఎంఎల్ఎ పచ్చమట్ల ధర్మరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు పారిశుధ్య కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.సూర్యనారాయణ, తహశీల్దార్ వైకెవి.అప్పారావు, ఎంఇఒ పి.శేషు, డిప్యూటీ తహశీల్దార్ ఎం.సన్యాసి రావు పాల్గొన్నారు. గణపవరం డిగ్రీ కాలేజీ వద్ద ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి జెండా ఆవిష్కరించారు. వైస్ ప్రిన్సిపల్ పి.ముదురాజు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు. గణపరం పంచాయతీ వద్ద సర్పంచి మూరా అలంకారం, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ వెంకటేశ్వరరావు, సిఐ కార్యాలయం వద్ద నిడమర్రు సిఐ ఎం.సుభాష్, ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు జెండా

కాళ్ల : వృద్ధురాలికి సాయం చేస్తున్న సర్పంచి సూర్యనారాయణ మూర్తి

ఆవిష్కరించారు. అప్పన్నపేటలో ఎం.సుధాకర్, కేశవరంలో సర్పంచి మిడతాని కామేశ్వరి, జల్లి కాకినాడలో సర్పంచి నాగేశ్వరరావు, పిప్పర పంచాయతీ వద్ద సర్పంచి కాకర బేబి, ఎస్.కొండేపాడు పంచాయతీ వద్ద సర్పంచి వరలక్ష్మి, సరిపల్లి పంచాయతీ వద్ద గ్రామ సర్పంచి సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు చనుమూరి లక్ష్మి భవాని, జాతీయ పతాకాల ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంచాయతీల కార్యదర్శులు, సచివాలయం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కాళ్ల : కలవపూడి, పెదఅమిరం, ఏలూరుపాడు, జువ్వలపాలెం, దొడ్డనపూడి, కాళ్ల పలు గ్రామాల్లో , పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వేంపాడు హిందూ ప్రాథమిక పాఠశాలకు ఇందుకూరి అజయ్ వర్మ రూ.10 వేల విలువైన మైక్ సెట్, విరమల్లు వేణు గోపాల్ రూ.5 వేల విలువైన కుక్కర్, ఫ్యాన్లను బహుకరించారు. శ్రీ అభిరుచి కృష్ణంరాజు, సర్పంచి యిర్రింకి సుబ్బలక్ష్మి శ్రీనివాస్లు రూ.10 వేలు విలువైన విద్యా సామాగ్రిని అందుజేశారని పాఠశాల హెచ్ఎం బెల్లంకొండ నాగ మురళీ శ్రీనివాసరావు తెలిపారు. కోలనపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలు వేగిరాజు కుమారికి గ్రామ సర్పంచి కొనకంచి సూర్యనారాయణమూర్తి రూ.5 వేల నగదును అందజేశారు. పెదఅమిరం గ్రామంలో డొక్కుసోమేశ్వరరావు, కలవపూడిలో గేదెల జాన్ ఆయా గ్రామ పంచాయతీల వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. పాతాళ మెరక గ్రామంలో


నరసాపురం : జనసేన కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

గ్రామ సర్పంచి కంతేటి ఉషా శ్రీనివాసరాజు, పంచాయతీ కార్యాలయం వద్ద అల్లూరి సీతారామరాజు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఉప సర్పంచి కంతేటి చంద్రావతి సుబ్బరాజు, పాఠశాల హెచ్ఎం కె.రామూర్తి రాజు పాఠశాల విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. కోమటిగుంట పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచి బోనం భాగ్యశ్రీ శివకుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. కాళ్లకూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ ఇఒ మోకా అరుణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులకు ఉత్తీర్ణత ఆధారంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కాళ్ల పోలీస్ స్టేషన్లో కాళ్ల ఎస్ఐ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగరవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో ఇన్ఛార్జి తహశీల్దార్ నాగార్జున జాతీయ జెండాను ఆవిష్కరించారు.

భీమవరం : నాడు ఆంగ్లేయులు దేశాన్ని దోచుకుంటే నేడు అంబానీ, ఆదానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని, స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిద్దామని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్వి గోపాలన్ పిలుపునిచ్చారు. భీమవరం నాచువారి సెంటర్లో

పాలకొల్లు రూరల్ : వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంఎల్ఎ డాక్టర్ బాబ్జి

కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలు పాటలు, మాటల ద్వారా దేశభక్తి కనబరిచారు. ప్రజానాట్యమండలి కళాకారులు అభ్యుదయ గీతాలు, దేశభక్తి గీతాలు ఆలపించారు. ఆటపాటలో పాల్గొన్న బాలబాలికలకు ప్రశంస పత్రాలు అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్వి గోపాలన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు పూర్తికావస్తున్న సామాజిక అంతరాలు, నిరుద్యోగ సమస్య పోలేదని, పాలకుల దృష్టిలోపం కారణంగానే ఇవి కొనసాగుతున్నాయని విమర్శించారు. సిఐటియు నాయకులు వాసుదేవరావ్, ఎం.ఆంజనేయులు, ఎం.వైకుంతరావు, ప్రజానాట్యమండలి నాయకులు చైతన్య ప్రసాద్, షేక్ వల్లి, ధనికొండ శ్రీనివాస్, గొర్ల రామకృష్ణ, ఇంజేటి శ్రీనివాస్, నీలాపు రాజు పాల్గొన్నారు.

ఉండి: దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచినప్పటికీ దళిత వాడల్లో అభివృద్ధి శూన్యమని కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపి అన్నారు. గురువారం ఉండి మండలం పాందువ్వ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపి మాట్లాడుతూ నేటికి దళిత పేటల అభివృద్ధికి నోచుకోలేదని వాపోయారు. ప్రాథమిక పాఠశాల జెండా ఆవిష్కరణలో గ్రామ పెద్దలు మంతెన సూరిబాబు, అల్లూరు రాంబాబు, డి.అప్పయ్య పాల్గొన్నారు.

దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన అమరవీరుల త్యాగాలను మరువరాదని ఉండి ఎంఎల్ఎ కనుమూరి రఘు రామకృష్ణరాజు అన్నారు. ఉండి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. వాంద్రం మెయిన్ పాఠశాలలో, ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచి దాసరి వెంకటకృష్ణ జాతీయ పతాకం ఆవిష్కరించారు. లయన్ ద్వారపూడి నారాయణరెడ్డి, డాక్టర్ గాదిరాజు రంగరాజు, బుద్ధరాజు సుబ్బరాజు, గాదిరాజు వెంకటేశ్వరరాజు, గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు పాల్గొన్నారు.

మొగల్తూరు : మొగల్తూరులోని పాలపర్తి వారిపేట గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతాల్లో మాజీ ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజు, స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్.విద్యాపతి ఆధ్వర్యంలో ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్లు జాతీయ పతాకాలను ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఉండ్రు బాబ్జీ రాజు ఆధ్వర్యంలో ఎంపీపీ అందే సూర్యావతి, మొగల్తూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు ఒ.దినేష్ కుమార్, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ యు.రాజేంద్ర, మొగల్తూరులోని పెనుమత్స

కాళ్ల : జాతీయ నాయకుల వేషధారణలో ఉన్న చిన్నారులు

రంగరాజు, జెడ్పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వర్ధమాని రవిశంకర్ సర్కార్ ఆధ్వర్యంలో, పిఎంసి చైర్మన్ కొల్లాటి విశాలాక్షి, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒ బి.ఊర్మిళ, మొగల్తూరులోని సొసైటీ కార్యాలయ ఆవరణలో డిసిసిబి మేనేజర్ మారేశ్వరరావు, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు అనంతపల్లి హరినాథ్ బాబాలు, టిడిపి మండలశాఖ అధ్యక్షులు గుబ్బల నాగరాజు, స్థానిక ఆర్సిఎం చర్చి ఆవరణలో ఫాదర్ అయినపర్తి పీటర్, ఎలక్ట్రీషియన్ యూనియన్ అధ్యక్షుడు కడిమి చిన్న, ప్రభుత్వ పాఠశాలలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పిఎంసి చైర్పర్సన్లు, ప్రయివేటు పాఠశాలల్లో ఆయా పాఠశాల సెక్రెటరీ కరస్పాండెంట్లు జాతీయ పతాకాలను ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెడ్పిటిసి సభ్యులు తిరుమాని బాపూజీ, వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు పాల్గొన్నారు.

పెనుమంట్ర : ఎందరో సమర యోధులు ఎన్నో పోరాటాలతో సాధించి మనకు ఇచ్చిన స్వాతంత్ర ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అన్నారు. గురువారం మార్టేరులో స్వాతంత్ర వేడుకల్లో భాగంగా నూతనంగా నిర్మించిన ఆచంట

భీమవరం : కార్యక్రమంలో మాట్లాడుతున్న జెఎన్వి గోపాలన్

నియోజకవర్గ జాతీయ పతాక స్తూపాన్ని ముందు ఆవిష్కరించారు. మండలంలోని పలు పంచాయతీల్లో, రెవెన్యూ, మండల ప్రజాపరిషత్, పోలీస్, ఐసిడిఎస్, విద్యుత్, విద్యా, నీటి పారుదల, ఆరోగ్య, వ్యవసాయ శాఖల కార్యాలయాలతో పాటు పలు ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ టి.శ్రీనివాస్, సహ పరిశోధనా సంచాలకులు అధ్యక్షత వహించగా డాక్టర్ వై.సూర్యనారాయణ, వ్యవసాయ పాలిటెక్నిక్ రిటైర్డ్ ప్రిన్సిపల్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు చేసిన విన్యాసాలు, చిరు నాటికలు చూపరులను ఆకట్టుకున్నాయి.

ఆకివీడు : మంచి క్రమశిక్షణ విద్యార్థులను ఉన్నత స్థితికి చేరుస్తుందని ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బౌలర్ హైస్కూల్లో విద్యార్థులు 300 మీటర్ల జాతీయ జెండాతో పురవీధులలో ప్రదర్శన జరిపారు. హై స్కూల్ నుంచి మాదివాడ సెంటర్ వరకు నాలుగు కిలోమీటర్లు ఈ ప్రదర్శన సాగింది. స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద చైర్పర్సన్ జామీ హైమావతి, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ వెంకటేశ్వరరావు, స్థానిక విద్యా వికాస్ కళాశాల వద్ద ప్రిన్సిపల్

పెనుమంట్ర : విద్యార్థులతో ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ

బలరాం బాబు, సీనియర్ లెక్చరర్ జి.వెంకటేశ్వరరావు, డిగ్రీ కళాశాల వద్ద డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, ఆకివీడు లయన్స్ క్లబ్, ఆదర్శ లయన్స్ క్లబ్, అభయాలయన్స్ క్లబ్, గోల్డెన్ ఆక్వా లయన్స్ క్లబ్, లియో క్లబ్ల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మొగల్తూరు : జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎంఎల్ఎ ముదునూరి

భీమవరం టౌన్ : స్థానిక ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) స్వాతంత్ర వేడుకల్లో పలుచోట్ల పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాలతో పాటు జిల్లా ఎస్సి, డిఎస్పి కార్యాలయాలతో పాటు వన్టౌన్, టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లో, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, టాక్సీ, ఆటో కార్మికులు స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భీమవరం కోస్టల్ సిటి సెంటర్(మల్టీప్లెక్స్) ఆవరణలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంఎల్ఎ అంజిబాబు జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. కోస్టల్ సిటి సెంటర్ మేనేజర్లు శివరామరాజు, కృష్ణంరాజు, బాబీ, ముచ్చకర్ల

ఆకివీడు : జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

శివ, ఆకుల కృష్ణ పాల్గొన్నారు. 78వ స్వాతంత్ర వేడుకల్లో భాగంగా మాజీ ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ నివాసంలో జాతీయ జెండా ఎగరవేసి జెండాకు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల పుణ్యఫలమే మనకు స్వాతంత్రం వచ్చిందని తెలిపారు.

తణుకు రూరల్ : తణుకు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి రుద్ర ధనరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శాసన మండలి సభ్యులు వంకా రవీంద్ర, ఎంపిడిఒ కె.కిరణ్, ఇఒపిఆర్డి కోటేశ్వరరావు, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తేతలిలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచి సరెళ్ల క్రాంతిప్రియ పాల్గొని జాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించారు. ఉప సర్పంచి ఇందుకూరి సూర్య ప్రకాశ్ రాజు, కార్యదర్శులు వెంకట నారాయణ, డాక్టరుబాబు, సిబ్బంది పాల్గొన్నారు. దువ్వలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచి అడ్డా వెంకట సూర్యనారాయణ మూర్తి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. పంచాయతీ రాజ్ శాఖ అదేశాల మేరకు పారిశుధ్య కార్మికులను సత్కరించారు. ఉప సర్పంచి కడియం వీరబాబు, టిడిపి నాయకులు కట్టా సూర్యారావు, శ్రీను గోపాలం, టిడిపి గ్రామ అధ్యక్షులు తిరిగిశెట్టి వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు చిక్కాల వేణు, జనసేన గ్రామ అధ్యక్షులు శ్రీరాముల చిన్ని, పంచాయతీ కార్యదర్శి జి.భాస్కర్ పాల్గొన్నారు.

వీరవాసరం : మండల పరిషత్ కార్యాలయం వద్ద వైస్ ఎంపిపి అడ్డాల శ్రీరామచంద్రమూర్తి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఆంజనేయులు, వీరవాసరం సహకార సంఘం కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి కుప్పల నాగేశ్వరరావు, వీరవాసరం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి చికిలే మంగతాయారు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మంగతాయారు ప్రశంస పత్రాలను అందజేశారు. టిడిపి ఆధ్వర్యంలో తూర్పు చెరువు సెంటర్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఎవన్ వి.రామలింగేశ్వర రావు, మాజీ సర్పంచి పీతల విక్టోరియా మహారాణి, గుండా రామకృష్ణ, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : రైల్వే గూడ్స్ షెడ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన జాతీయ జెండాను యూనియన్ అధ్యక్షులు సత్తి కోదండరామిరెడ్డి

భీమవరం టౌన్ : జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంఎల్ఎ అంజిబాబు

ఆవిష్కరించారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సత్తి కోదండ రామిరెడ్డి, చిర్ల పుల్లారెడ్డి, సిపిఎం నాయకులు తేతల నాగిరెడ్డి మాట్లాడారు. కర్రిసాయి రెడ్డి, కర్రి శ్రీనివాసరెడ్డి, బుద్ధాల నాని, అడపా ఆంజనేయులు, మద్దాల పుత్రయ్య, కర్రి సుబ్బిరెడ్డి, ఆకుల నారాయణ, కృష్ణ, గాది వెంకటరావు, సత్తి దుర్గా రెడ్డి, గుడిమెట్ల నాగబాబు, యంద్రపుకృష్ణ పాల్గొన్నారు.

బ్రహ్మానంద రెడ్డి మార్కెట్, ఉల్లిపాయలు మార్కెట్ యూనియన్ కార్యాలయం వద్ద కూరగాయలు మార్కెట్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరుపు రంగారావు, సిఐటియు నాయకులు బంకురు నాగేశ్వరావు మాట్లాడారు. కరక వెంకట్రావు, దౌర్లు సీతయ్య, సిరపు మహేష్, బేతా అప్పారావు, గొర్లు రమేష్, సలుమూరి సత్యనారాయణ, సిరపు గణేష్, దత్తు రాము, పెనగంటి దర్గా మీసాల, శ్రీను, తెర్లీ రాజేష్ పాల్గొన్నారు.

పాలకొల్లు : గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మాజీ ఎంఎల్సి అంగర రామ్మోహన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పెచ్చేటి బాబు, జివి, కర్నేన గౌరు నాయుడు, వల్లభు నారాయణమూర్తి పాల్గొన్నారు. వైసిపి కార్యాలయంలో, గాంధీ బొమ్మ సెంటర్ వద్ద జరిగిన

గణపవరం : పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎంఎల్ఎ ధర్మరాజు

వేడుకల్లో వైసిపి ఇన్ఛార్జి గూడాల గోపి పాల్గొన్నారు. పలుచోట్ల జరిగిన వేడుకల్లో వైసిపి నేతలు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, నడపన గోవిందరాజులు, విజయ్ పెచ్చెట్టి, కృష్ణాజిల్లా గంటా నరేష్, జోగి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. యునైటెడ్ కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణలో గవర్నర్ పెనుమాక రామ్మోహన్, అధ్యక్షులు జక్కంపూడి మదన్, కార్యదర్శి వేరుకొండ దుర్గాప్రసాద్, కోశాధికారి శిరిగినీడి నాగార్జున, పోకల రాము పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పట్టణ అధ్యక్షులు యడ్ల శివాజీ, కొలుకులూరి అర్జున్ రావు, రొక్కాల శ్రీనివాస్, గోపాల్ పాల్గొన్నారు. ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి పాల్గొన్నారు. మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణి సారథ్యంలో వేడుకలు జరిగాయి. చాంబర్స్ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో చాంబర్ అధ్యక్షులు కారుమూరి నరసింహారావు, కరస్పాండెంట్ కలిదిండి రామరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు. బంగారు వారి చెరువు గట్టు ప్రాంతంలో జరిగిన వేడుకల్లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్నేన రోజా రమణి పాల్గొన్నారు.

యలమంచిలి : మండలంలోని చించినాడ గ్రామంలో స్థానిక అమరవీరుల స్మారక భవనం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానికంగా ఉన్న స్థూపంపై జాతీయ జెండాను సిపిఎం సీనియర్ నాయకులు కేతా సూర్యారావు ఆవిష్కరించారు. పార్టీ మండల కార్యదర్శి కానేటి బాలరాజు మాట్లాడారు. సిపిఎం జిల్లా నాయకులు బాతి రెడ్డి జార్జి, స్థానిక నాయకులు దేవ సుధాకర్, మాసవరపు సుబ్బారావు, బొల్లా నరసింహమూర్తి, సరిపల్లి జయప్రభ, జిల్లెల్ల ప్రశాంతి పాల్గొన్నారు.

నరసాపురం: నరసాపురంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో అధికారులు, పార్టీ శ్రేణులు, నాయకులు, వివిధ సంఘాల వారు ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంఎల్ఎ నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాలను ఎగురవేశారు. జనసేన కార్యాలయం వద్ద, సీతారాంపురం లేస్ ఆఫీస్, సెవెంత్ డే స్కూల్, సెయింట్ ఆన్స్ స్కూల్, గవర్నమెంట్ హాస్పిటల్, ఎంఆర్ఒ ఆఫీస్, ఎంపిడిఒ ఆఫీస్, వలందర్ రేవు, వికలాంగులు వికలాంగులు ఏర్పాటు చేసిన, పట్టణంలో పలు వార్డులలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గోదావరి మత్స్యకారులు అశోక చక్రంలోని 24 ఆకులకు గుర్తుగా 24 పడవులు ఏర్పాటు చేసి వాటిపై జెండాను ఎంఎల్ఎతో ఆవిష్కరించారు. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, జనసేన సీనియర్ నాయకులు చినిమిల్లి సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, కలవకొలను తాతాజీ పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్: ఉల్లంపరు మాంటిస్సోరీస్ స్కూల్, డాక్టర్ సబిత కాలేజీలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ మూర్తి(డా.బాబ్జి) విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రాంప్రసాద్, సబితా కాలేజీ కరస్పాండెంట్ మద్దాల వాసు, ప్రిన్సిపల్ సామవేదం వసంత లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకొల్లు ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి చిట్టూరి కనక లక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ గోవిందరాజులు, ఇఒపిఆర్డి వైభవతి, సహ ఉద్యోగులు పాల్గొన్నారు. మండలంలోని సగం చెరువు, తిల్లపూడి, ఆగర్తిపాలెం, గోరింటాడా, శివదేవుని చిక్కాల, లంకల కోడేరు, పెదమామిడిపల్లి పలు గ్రామపంచాయతీలో, పాఠశాలలో స్వాతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి.

తణుకు: తణుకు పట్టణంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ ఘనంగా నిర్వహించారు. తొలుత పట్టణ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జాతీయ పతాక ఆవిష్కరణ చేసి స్వాతంత్ర సమరయోధులకు నివాళులు అర్పించారు.

స్థానిక రూట్స్ పాఠశాలలో విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గత సంవత్సరం పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 590 మార్కులతో స్కూల్ టాపర్గా నిలిచిన పి.సుమేధాను శాలువ, పుష్పగుచ్ఛంతో సత్కరించి రూ.20వేల నగదు బహుమతి, మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎన్.సుధాకర్వర్మ, ఎల్కె.త్రిపాఠి, బి.విద్యాకాంత్, పురబి, టి.సంధ్య, డి.పద్మజ పాల్గొన్నారు.

ఇంటి దస్తావేజు పోయినది

నా తాలూకు అనగా నా తండ్రి గారు అయిన తాడేపల్లి దామోదరరావు గారు ది. 20-06-2024వ తేదీన ఏలూరు R.O లో దస్తావేజు నెం. 5734/2016 గా రిజిష్టరీ చేయించి ఇచ్చిన దస్తావేజును జిరాక్స్ నిమిత్తం ది. 13-8-2024వ తేదీన ఉదయం 10 గంటలకు ఏలూరు కుండి సెంటర్ నందు జిరాక్స్ సెంటర్కు వెళ్ళి జిరాక్స్ తీసుకొని ఇంటికి వెళ్ళి చూసుకొనగా బండికి తగిలించిన బ్యాగ్ మార్గ మధ్యలో పడిపోయినది. బ్యాగు పోవుట చూసుకొని అదే మార్గములో జిరాక్స్ సెంటర్ వద్దకు వెళ్ళినాను. ఎంక్వయిరీ చేసినాను. సదరు బ్యాగు దస్తావేజు నెం. 5734/2016 దొరకలేదు. కావున ఎవరికైన దొరికిన ఎడల అప్పగించిన తగిన పారితోషికం ఇవ్వగలవాడను.

తాడేపల్లి లీలాకుమార్
S/o. దామోదర్, 7బి-17-33,
తూర్పు వీధి, రామాలయం వద్ద
ఏలూరు-1, సెల్: 99623 88691

నేడు అన్నా క్యాంటీన్ ప్రారంభం

పాలకొల్లు: ఈనెల 16న పాలకొల్లులో అన్నా క్యాంటీన్ను మంత్రి నిమ్మల రామానాయుడుచే ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు జరిగాయి. ఐదేళ్లుగా రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు మూసివేసిన పాలకొల్లులో పేదల ఆకలి తీర్చడానికి మంత్రి రామానాయుడు శుక్రవారం ఉదయం 7 గంటలకు అన్నా క్యాంటీన్ను ప్రారంభిస్తారు. ఉదయం 7 గంటల నుంచి మొదలయ్యే టిఫిన్ను పేదలకు చేతుల మీదుగా అందజేయనున్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం పేదల కడుపు నింపేలా ప్రారంభించిన అన్నా క్యాంటీన్లను అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మూసివేసింది. మరలా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను ప్రారంభించింది.

బాధితురాలికి సంఘీభావంగా వైద్యుల ర్యాలీ

పాలకొల్లు: ఇటీవల కలకత్తాలో వైద్యురాలి అత్యాచారం జరిగిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం జరిగింది. బాధితురాలికి అండగా సంఘీభావం తెలిపేందుకు భారత వైద్య సంఘం పిలుపు మేరకు పాలకొల్లు పట్టణ శాఖ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీ బొమ్మల కూడలి నుంచి ఫైర్ స్టేషన్ కూడలి వరకు పట్టణంలో ఉన్న ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది కలిసి ర్యాలీలో పాల్గొని వైద్యులకు రక్షణ కల్పించాలని, వైద్యులపై దాడులుచేస్తున్న వారిని నాన్ బెయిలబుల్ క్రింది శిక్షించాలని వారు కోరారు. పట్టణ శాఖ కార్యదర్శి డాక్టర్ శ్రీలలిత మాట్లాడుతూ వైద్యులపై జరుగుతున్న దాడులను చూసి రోజు భయపడుతూ బతకాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో ఐఎంఎ అధ్యక్షులు డా.రమ, కార్యదర్శి డా.శ్రీలలిత, ఉప కార్యదర్శి డా.భావన పాల్గొన్నారు.